


శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించాలి : ఎమ్మెల్యే





**బుచ్చి ఆగష్టు 2 ప్రభాతవార్త** యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించాలని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచించారు. బుచ్చిరెడ్డిపాళెంలో జిల్లా స్థాయి కబడ్డీ ఇన్విటేషన్ టోర్నమెంట్ రెండు రోజులు పోటీలలో ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడలను ప్రారంబించిన సందర్బంగా మాట్లాడుతు యువత ఒక లక్ష్యంతో ముందుకు వెళ్ళాలని సూచించారు. నేటి తరం పిల్లలు సెల్‌పోన్‌లకే పరిమితమౌతున్నారని, అలా కాకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపించాలని ఆమె సూచించారు. యువత విద్యతోపాటు క్రీడలలో కూడా రాణిస్తే భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. ఇటీవల కోవూరు నియోజకర్గంలో రెండు సార్లు జాబ్ మేళలాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. అయితే ప్రస్తుత యువత జాబ్‌మేళా సమయంలో చిన్న జీతం అని చెప్పి వెళ్లి పోతున్నారని ఇది మంది విధానం కాదని మొదటి ఏ జాబ్ వస్తే ఆ జాబ్ లో చేరాలని తద్వారా అంచెలంచలుగా ఎదగాలని ఆమె సూచించారు. ఇన్విటేషన్ కబడీ పోటీలను ప్రోత్స హిస్తు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహాయం చేయమని సూచించడం జరిగిందని వెంటనే ఆ సహాయం తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, టిడిపి టౌన్ అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు , కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, కోటంరెడ్డి లలితారెడ్డి, శ్రీదేవి, జూగుంట కళ్యాణ్, కౌన్సిలర్ అందె ప్రత్యూషా, మైనార్టీనాయకులు షేక్ ఫర్వీనా, వ్యాయామ ఉపాధ్యాయులు భీమతాటి వెంకటరమణయ్య, తిరపతయ్య, కబడీ పోటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## కమిషనర్ నందన్ తో సమావేశమైన వేమిరెడ్డి



**నెల్లూరు కార్పొరేషన్,ఆగష్ట్ 2 ప్రభాతవార్త:**నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ నందన్ ను శనివారం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కలిశారు. నెల్లూరు నగర పరిధిలోని డివిజన్లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. పలు ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదని, కాలువల్లో నీరు నిలిచిపోయి దోమల బెడద ఎక్కువగా ఉందని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని వేమిరెడ్డి కమిషనర్ ను కోరారు. రానున్న వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ ఆయా సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు .ఈ సమావేశంలో విబిఆర్ తోపాటు కార్పొరేటర్లు కర్తం ప్రతాపరెడ్డి, శ్రీధర్, లెక్కల వెంకా రెడ్డి, యూత్ లీడర్ ముస్తాక్, కృష్ణ యాదవ్, అజయ్ రెడ్డి, పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు

## పట్టా స్థలాలపై హౌసింగ్ మున్సిపల్ అధికారులతో వేమిరెడ్డి సమీక్ష

**నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని సూచన..**

**అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలకు కసరత్తు.**




**నెల్లూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త-వైద్యం :** అర్హులైన లబ్ధిదారులకు పట్టా స్థలాలు మంజూరయ్యాలా చూడాలని వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి అధికారులకు సూచిం చారు.. నగరంలోని స్థానిక గోమతి నగర్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో హౌసింగ్ మున్సిపల్ అధికారులతో వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. నెల్లూరు నగర పరిధిలో ఎంతమందికి స్థలాలు మంజూరు చేశారు ఇప్పటివరకు ఎన్ని పంపిణీ చేశారనే విషయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి స్థలాలు మంజూరయ్యేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో కొంతమంది లబ్ధిదారులకు పట్టా స్థలాలను మంజూరు చేసి ఉన్నారని, కొంతమంది ఆయా స్థలాలను అమ్మినట్టు తన దృష్టికి వచ్చిందని, వాటిని గుర్తించి అవి నిజమైన పట్టాలా లేక నకిలీవా గుర్తించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి పట్టాదారులను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ డిఇ లు ఏఈలు, మున్సిపల్ ఎస్సీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వీఆర్వోలు పాల్గొన్నారు.

## వివిధ అంశాలపై ప్రిన్సిపల్ సెక్రటరీ, సి.డి. ఎమ్.ఏల వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష



**నెల్లూరు కార్పొరేషన్, ఆగష్ట్ 2 ప్రభాతవార్త :** మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్.సంపత్ కుమార్ లు వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ కాన్ఫరెన్స్ విభాగం నుంచి నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్, అన్ని విభాగాల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో టిడ్కో గృహాల నిర్మాణం, నూతన లబ్ధిదారులకు గృహాల కేటాయింపు, అన్నా క్యాంటీన్ల నిర్వహణ, ఇంటింటి చెత్త సేకరణ, ఆస్థి పన్నుల వసూళ్లు, భవన నిర్మాణాల అనుమతులు, సర్వీస్ లెవెల్ ఇండికేటర్స్, స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర, రెడ్యూస్, రీ యూజ్, రీసైకిల్ విధానం, డ్రైను కాలువల పూడికతీత, పచ్చదనం పెంపు, పార్కుల ఏర్పాటు తదితర అంశాలపై నెల్లూరు నగర పాలక సంస్థ ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వాటర్ టాక్స్, ట్రేడ్ లైసెన్స్, ఖాళీ స్థలముల పన్నులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కనెక్షన్స్, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, ఆస్తి పన్నులు క్షేత్ర స్థాయిలో పర్యటించి వసూలు చేయాలని ఆదేశించారు. టాక్స్ పరిధిలో లేని వాటిని గుర్తించి టాక్స్ పరిధిలోకి తీసుకుని రావలసిందిగా ఆదేశించారు ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కనకాద్రి, టీడ్కో,అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మైనింగ్‌కు వ్యతిరేకంగ గ్రామస్తులు ర్యాలి



**వరికుంటపాడు, ఆగష్టు 2, ప్రభాతవార్త** వరికుంటపాడు పం చాయతిలోని మైనింగ్ అనుమ తులకు వ్యతిరేకంగ గ్రామస్తులు గ్రామ వీదులలో ర్యాలి నిర్వహి స్తుండగ పోలీసులు అడ్డుకోవడం తో ఉద్రిక్త వాతావరణం శనివారం చోటుచేసుకుంది.తమ గ్రామ సమీ పంలోని కొండలో తెల్లరాయి త్రవ్వకాలకోసం తీవ్రప్రయత్నాలు చేస్తున్నారని ఆనుమతులు రద్దుచేసే వరకు జెఎసి ఆద్వర్యంలో పోరాటా లుసాగిస్తామన్నారు.ఒకానొక దశలో పోలీసులు గ్రామస్తులమద్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకోగ మహిళలు తిరగబడి తమ హక్కులను కాపాడాలంటు గ్రామంలో శాంతియుతంగ ర్యాలి నిర్వహిస్తుంటేఅడ్డుకోవడం ఏమిటంటు ప్రశ్నించారు.ఉదయగిరి సిఐ వెంకట్రావు వివాదం నెలకొన్న చోటుకువచ్చి 144సెక్షన్ అమలులో వుందని ఈర్యాలిని ఆపాలని హచ్చరించడంతో గ్రామస్తులు సమన్వయం పాటించారు.ఈసందర్బంగ జెఎసి కన్వీనర్ గ్రామ సర్పంచ్ దిలీప్‌కుమార్ మాట్లాడుతు శాంతియుతంగ మహిళలు,యువకులు ర్యాలి చేపడుతుంటే పోలీసులు అడ్డుకోవడం దారుణమన్నారు.గ్రామంలోని ప్రజలను చైతన్యం చేసేందుకు తాము ప్రయత్నిస్తుంటే పోలీసులు అడ్డుకోవడం తగదన్నారు.తాము ఏంతప్పుచేశాము న్యాంచేయాలని కోరడమే నేరమా గంటల తరబడి ర్యాలిని అడ్డుకోవడం ఏంటంటు ఆగ్రహంవ్యక్తంచేశారు.అనంతరం ర్యాలి నిర్వహిస్తున్న జెఎసి సభ్యులను సిఐ పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి నచ్చుజెప్పేందుకు ప్రయత్నించారు.ర్యాలి విషయం తెలుసుకున్న వరికుంటపాడుదుత్తలూరు ఉదయగిరి ఎస్ఐలు రఘునాద్,ఆదిలక్ష్మి,శ్రీను తమ సిబ్బందితో కలసి ఎలాంటి ఆందోళన కార్యక్రమాలు చేపట్టకుండ తీవ్రప్రయత్నాలు చేశారు.



## ఏడుగురు బాధితులకు రూ.13.24 లక్షల సాయం



**నెల్లూరు, ఆగష్టు 2, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరు వేదాయ పాలెంలోని కార్యాలయం లో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బాధితులకు చెక్కులు అందజేశారు. ఏడుగురు బాధితులకు రూ.13.24 లక్షల సాయం అందించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం అని అన్నారు. సర్వేపల్లిలో ఇప్పటి వరకు రూ.2.70 కోట్లు అందించిన సీఎం చంద్రబాబునాయుడికి ధన్యవాదాలు తెలియజేశారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం అజెండా

**కోవూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త :** రైతులకు సహాయం భారం కాదు.. బాధ్యతగా గుర్తించిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే అని, తెలుగుదేశం పార్టీ జెండాలోనే నాగలి ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరులోని పీవీఆర్ కళ్యాణ మండపంలో శనివారం అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం పాటుపడడం తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కోవూరు నియోజకవర్గంలో 16938 రైతులకు వారి వారి ఖాతాల్లో 11,06,94000 రూపాయలు జమ కావడం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా నేడు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల ద్వారా తొలి విడతగా రైతుల ఖాతాల్లో 7 వేలు నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు. అర్హతగా ఉండి అన్నదాత సుఖీభవ అందని రైతులు ఏదైనా సాంకేతిక సమస్యల కారణంగా తమ ఖాతాలో డబ్బులు జమ కాకుంటే స్థానిక నాయకులు, వ్యవసాయాధికారులతో సమన్వయం చేసుకుని రైతులకు సహాయ పడాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు, యంత్ర పరికరాలను అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రైతులకు 12,500 ఇస్తామని ప్రకటించి కేవలం 7500 మాత్రమే ఇచ్చిందన్నారు. గతంలో



ధాన్యం అమ్మిన డబ్బులు కోసం రైతులు ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి ఉండేదని కూటమి ప్రభుత్వం వచ్చాక 48 గంటల్లోనే ధాన్యం డబ్బులు చెల్లిస్తున్నామన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 18 ఏళ్ల తర్వాత జూలై నెలలోనే ప్రాజెక్టులన్నీ నీటితో కళకళలాడుతున్నాయన్నారు. ఇప్పటికే శ్రీశైలం ప్రాజెక్టు జులై నెలలోనే రెండు సార్లు నిండిపోయిందన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేసి 2026 చివరికల్లా వెలిగొండ, 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. గత ప్రభుత్వంలో డ్రిప్ ఇరిగేషన్ రంగం నాల్గవ స్థానంలోకి పడిపోగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మళ్లీ దేశంలో మొదటి స్థానంలో ముఖ్యమంత్రి నిలబెట్టారన్నారు. కౌలు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ వారి జీవితాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా 3826 కోట్లు పంట రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ నెలలోనే మరో సూపర్ సిక్స్ హామీకి ముఖ్యమంత్రి శ్రీకారం చుడుతున్నారన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు ఇచ్చి ఆ హామీని నెరవేరుస్తున్నారన్నారు. ప్రజలకు కూటమి ప్రభుత్వంపై రోజురోజుకూ విశ్వాసం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రైతులకు భారీ చెక్కును అందజేశారు. అనంతరం రైతులకు శాలువా, పూలమాలతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, ఆత్మ పీడీ మురళి, వ్యవసాయ సహాయ సంచాలకులు అనిత, తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, బుచ్చి మున్సిపల్ చైర్మన్ పర్సన్ సుప్రజ, ఎంపీపీ పార్వతి, సర్పంచ్‌లు వై. విజయ, అమరావతి, బుచ్చి మున్సిపల్ కార్పొరేటర్ కళ్యాణ్ పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డిజొన్నవాడ దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, , వీరేంద్రనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఇంతా మల్లారెడ్డి,తాడిపర్తి విజయకుమార్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, అశోక్‌కుమార్, మధుసూదన్‌రావు, నల్లపరెడ్డి సురేష్‌రెడ్డి, కూటమి నేతలు రాఘవేంద్రరావు, సుబ్బారావు, సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, రైతులు ఉన్నారు.

# సవాళ్ళను అధిగమిస్తేనే ఉన్నత శిఖరాలు

## - మంత్రి ఆనం రామనారాయణరెడ్డి





**ఆత్మకూరు, ఆగస్ట్2, ప్రభాతవార్త :** జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను అధిగమిస్తూ లక్ష్యసాధనవైపు ధృఢ సంకల్పంతో పయనిస్తే తప్పకుండా విజయాలు వరిస్తాయని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి విద్యార్థులకు సూచించారు. ఆత్మకూరు ఆంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో రెండురోజులపాటు విజయవంతంగా నిర్వహించిన మెగా జాబ్‌మేళా శనివారంతో ముగిసింది. ఉద్యోగాలు పొందిన వారికి అపాయింట్‌మెంట్ లెటర్‌ను అందించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ మెట్టప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గంలో రేపటి తరానికి ఒక మార్గం చూపడం కోసం చేసిన ఒక ప్రయత్నమే మెగా జాబ్‌మేళా అన్నారు. రాష్ట్ర , జాతీయ స్థాయికి చెందిన సుమారు 100కంపెనీలు ఈ జాబ్‌మేళాలో పాల్గొని 1200మంది యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పిస్తూ నియామక పత్రాలు అందజేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. కంపెనీల ప్రతినిధులతో తాను ప్రత్యేకంగా మాట్లాడానని, ఈ ప్రాంత పరిస్థితులను వారికి వివరించి తమ ప్రాంత విద్యార్థులకు మెరుగైన ఉద్యోగాలు అందించాలని కోరామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్‌రెడ్డి సంపూర్ణ సహాయ సహకారాలతోనే ఈ జాబ్‌మేళా ఇంత గొప్పగా విజయవంతమైందన్నారు. రాష్ట్ర మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్ ఆలోచనమేరకు రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈజాబ్‌మేళాను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

**ఉద్యోగాల్లో చేరితేనే ఈ జాబ్‌మేళాకు సార్థకత**

**గుండ్రా సతీష్‌రెడ్డి**

ఆత్మకూరు పట్టణంలో ఇంత పెద్ద ఎత్తున జాబ్‌మేళాను నిర్వహించడం ఒక చారిత్రాత్మక కార్యక్రమంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. ఒక జాబ్‌మేళాలో 100కంపెనీలు పాల్గొనడం 1200మంది అభ్యర్థులు ఉద్యోగాలు పొందడం సాధారణ విషయం కాదన్నారు. గత 20రోజులుగా ఇదే విషయమై అహర్నిశలు శ్రమించిన మంత్రి ఆనం రామానారాయణరెడ్డి కృషి ఫలితమేనన్నారు. నియామక పత్రాలు పొందిన ప్రతి ఒక్కరూ కూడా వెంటనే ఉద్యోగాల్లో చేరి పని మొదలు పెట్టాలన్నారు. ఉద్యోగాల్లో చేరిన తర్వాత ఏవైనా సమస్యలుంటే మంత్రిగారి దృష్టికి తీసుకురావాలన్నారు. మన ముందుకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఉద్యోగ అవకాశాలు పొందిన వారందరూ ఉద్యోగాల్లో చేరితేనే అది గొప్ప విజయవంతమవుతుందని సతీష్‌రెడ్డి పేర్కొన్నారు.

**ఉద్యోగాలు పొందిన విద్యార్థుల్లో ఆనందం**

ఉద్యోగాలకు ఎంపికైన నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఉగ్యోగాల కసం ఎదురుచూస్తున్న సమయంలో తమ ముందుకే వచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తమకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామన్నారు. ఈ ఉద్యోగాల వలన తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితులు కూడా కొంతవరకు మెరుగుపడతాయన్నారు. తమకు అవకాశం కల్పించిన కంపెనీల్లో చేరి మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి, గుండ్రా సతీష్‌రెడ్డికి మంచి పేరు తీసుకువస్తామన్నారు.

**జాబ్‌మేళాలో సదుపాయాలు భేష్**

మెగా జాబ్‌మేళా కార్యక్రమానికి ఆత్మకూరు, ఉదయగిరి, కావలి, బద్వేల్, నెల్లూరు, కడప జిల్లాల సరిహద్దు ప్రాంతాల నుంచి విచ్చేసిన యువతీ యువకులకు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు చేసిన ఏర్పాట్ల పట్ల ప్రతి ఒక్కరూ సంతృప్తి వ్యక్తం చేశారు. అభ్యర్థుల రవాణా సౌకర్యాల కోసం 10బస్సులను ప్రత్యేకంగా ఏరఌటు చేసి ప్రాంతాల నుంచి విద్యార్థులను తీసుకువచ్చి తిరిగి మళ్ళీ వారి ప్రాంతాలకు చేర్చారు. రెండురోజులపాటు అభ్యర్థులకు మంచినీరు, రెండు పూటలా స్నాక్స్, భోజనం ఉచితంగా అందించారు. జాబ్‌మేళాకు వచ్చిన ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యవేక్షణలో జాబ్‌మేళా ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. అనంతరం ఉద్యోగాలు పొందిన వారికి అపాయింట్‌మెంట్ లెటర్లను అందించారు. జాబ్‌మేళా విజయవంతానికి కృషి చేసిన అధికారులు, కంపెనీల ప్రతినిధులనఉ సత్కరించి మెమొంటోలు అందించారు.ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఓ పావని , మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్, కంపెనీల కోఆర్డినేటర్ కన్నన్, కంపెనీల హెచ్‌ఆర్ ప్రతినిధులు, పలువురు మండల స్థాయి అధికారులు,సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కావలి నియోజకవర్గం రైతులకు అండగా వుంటా : ఎమ్మెల్యే



**కావలి రూరల్,ఆగష్టు 2, ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలోని రైతులకు తాను అండగా వుంటానని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి తెలిపారు. శనివారం కావలిలోని కలయిక కళ్యాణ మండపంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాతా సుఖీభవ,పిఎం కిసాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ రాష్టంలో అధికారంలో వున్న కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమమే ద్యేయంగా పనిచేస్తుందన్నారు. కావలి నియోజకవర్గంలో 18305 కుటుంబాలకు సంబందించి రూ. 12,0388 కోట్లు ఈ పథకం కింద మంజూరైనట్లు తెలిపారు. ఇందుకు సంబందించిన చెక్కును అధికారులతో కలసి ప్రారంభించారు. అర్హులైన ప్రతి రైతు ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. కావలి చరిత్రలో ఎన్నడూ లేని విదంగా రెండవ కారుకు నీరు ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పకృతి పులకించి పోయి సకాలంలో వర్షాలు కురుస్తాన్నాయన్నారు. జిల్లాలో సోమశిల, కండలేరు డ్యామ్‌లు రావడానికి కారణం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అన్నారు. ఈ రోజు కావలి నియోజకవర్గంలో అన్ని చెరువులలో నీరు పుష్కలంగా వున్నాయని తెలిపారు. కనిపించే దేవుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అందరూ స్పూర్తిగా తీసుకోవాలని కోరారు అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడల ప్రసంగాన్ని టీవిలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో మన్సిపల్ కమీషనర్ జి. శ్రావణ్ కుమార్, కావలి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్ నాగరాజు, ఏడిఏ పకృతి వ్యవసాయం ప్రాజెక్ట్ మేనేజర్ రాజ్ కుమార్, తహశిల్దార్ శ్రావణ్ కుమార్, యంపీడీఓ చేవూరు శ్రీదేవి, మాజీ మున్సిపల్ చైర్మర్ పోతుగంటి అలేఖ్య, టిడిపి ట్టణ ఆధ్యక్షుడు గుత్తికోండ కిశోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబు రావు, కావలి రూరల్ మండల ఆధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఆవుల రామకృష్ణ, ఉప్పల వెంకట రావు, కావలి పట్టణ 3వ క్లస్టర్ ఇన్‌చార్జ్ ,పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, సోమశిల ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ కండ్లగుంట మధు బాబు నాయుడు, వ్యవసాయ శాఖ సిబ్బంది, పెద్ద ఎత్తున రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు వున్నారు.



## చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం మన అదృష్టం

**కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**





**బుచ్చి ఆగష్టు 2 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని కట్టుబడిపాళెం ఒకటో వార్డులో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈమేరకు గ్రామంలో విపిఆర్ పౌండేషన్ ద్వారా 31.75 లక్షల రూపాయాలతో వాటర్‌పైప్లైన్‌తోపాటు ఎన్‌ఆర్‌జిఎస్ నిధులు 14 లక్షల రూపాయాలతో అంగన్‌వాడీ శాశ్వత భవనాన్ని ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రంలో 6 మంది గర్భిణిస్త్రీలకు శీమంతం చేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు ఎన్నికలలో ఇచ్చిన హామి మేరకు కట్టుబడిపాళెంలో మంచినీటి వసతిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించి గర్భిణి స్త్రీలకు శ్రీమంతం చేయడం సంతోషంగా ఉందన్నారు. గత ఐదు సంవత్సరాలలో అస్తవ్యస్తంగా తయారైన వ్యవస్దను గాడిలో పెడుతు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు చేసే విధంగా ముందుకు కొనసాగుతున్నారని కొనియాడారు. చంద్రబాబులాంటి మహోన్నత వ్యక్తి ముఖ్యమంత్రి కావడం మన అదృష్టం అని అన్నారు. ప్రజా సేవ కోసమే తాము రాజకీయాల్లోకి వచ్చామని స్పష్టం చేశారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలోకి తీసుకెళ్తామని చెప్పారు. సీనియర్ నాయకులు సూదల వెంకటరమణయ్య కట్టుబడిపాళెంలో పలు సమస్యలపై అర్జీలు సమర్పించారు. చైర్‌పర్సన్ మోర్లు సుప్రజా మురళీ, టౌన్ అద్యక్షులు గుత్తా శ్రీనయ్య, జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, కౌన్సిలర్ నాగరాజు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖకు మంచి పేరు వచ్చేలా కృషి చేయాలి

**డీ ఆర్‌ఓ హుస్సేన్ సాహెబ్**



**నెల్లూరు కలెక్టరేట్, ఆగష్టు 2, ప్రభాతవార్త** రెవెన్యూపరంగా సమస్యల పరిష్కరించేందుకు వచ్చేవారితో ఫ్రెండ్లీగా వ్యవహరించి రెవెన్యూ శాఖకు మంచి పేరు వచ్చేలా కృషి చేయాలని డిఆర్‌ఓ హుస్సేన్ సాహెబ్ అన్నారు. నెల్లూరు కలెక్టేట్లోని శంకరన్ హాల్లో శనివారం కలెక్టరేట్ ఉద్యోగుల ఈ ఆఫీస్ నిర్వాహనకు సంబంధించి డిఆర్ఓ సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా కార్యాలయ దస్త్రాలు ఈ ఆఫీస్‌లో పంపే విధానంలో పెండింగ్ లేకుండా చూడాలని డిఆర్ఓ అన్నారు ఈ ఆఫీస్ విధానం పూర్తి పారదర్శకతంగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో విజయ్ కుమార్ ఈడి శ్రీరాములు, ఇతర కలెక్టరేట్ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

